VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర్ రెడ్డి B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 11-05-2024 సంపుటి : 06 సంచిక : 238 పేజీలు : 8 వెల : రూ 3-00

# విశ్వసనీయతకు మీ బిడ్డ నిదర్శనం





**మోసానికి చంద్రబాబు ఆదర్శం**
**బాబు నమ్మితే పథకాలు మాయం**
**నన్ను నమ్మితే మళ్లీ పథకాలకు మోక్షం**
**మంచి చేశాను కనుకనే ఓటేయండి**
**ఇది మీ భవిష్యత్‌కు సంబంధించిన ఎన్నికలు**
**మంగళగిరి సభలో సిఎం జగన్ ఉద్వేగపూరిత ప్రసంగం**

మంగళగిరి,మే10: సాధ్యంకాని హామీలతో టీడీపీ అధినేత చంద్రబాబు మేనిఫెస్టో ఇచ్చారు. కానీ, మేం 99 శాతం హామీలు అమలు చేసి మేనిఫెస్టోకు ఒక విశ్వసనీయత తీసుకొచ్చాం. ఇప్పుడు కూడా మేనిఫెస్టో ఆధారంగానే ఎన్నికల్లో ఓటేయమని అడుగుతున్నాం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.మంగళగిరిలో శుక్రవారం ఉదయం వైఎస్సార్‌సీపీ నిర్వహించిన ఎన్నికల ప్రచార భేరీలో ఆయన ప్రసంగించారు. 'మంగళగిరి సిద్ధమేనా? దేవుడి దయతో వాతావరణం కాస్త చల్లగా ఉంది. మీ చిక్కటి చిరునవ్వుల నడుమ, ఇందరి ప్రేమానురాగాలు, ఇందరి ఆప్యాయతలు, ఇందరి ఆప్యాయతల నడుమ మీ అందరికి కూడా.. నా ప్రతి అక్కకూ, నా ప్రతి చెల్లెమ్మకి, నా ప్రతి అవ్వకు, నా ప్రతి తాతకు, నా ప్రతి సోదరుడికి, నా ప్రతి స్నేహితునికీ .. మీ బిడ్డ మీ జగన్ రెండు చేతులు జోడించి, హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. జరగబోయే ఎన్నికలు.. కేవలం మూడు రోజుల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనుంది. జరగబోయే ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునేందుకు మాత్రమే జరుగుతున్న ఎన్నికలు కావు. ఈ జరగబోయే ఎన్నికలు రాబోయే ఐదేళ్ల మీ ఇంటింటి అభివృద్ధిని, పథకాల కొనసాగింపును నిర్ణయించబోయే ఎన్నికలు ఈ ఎన్నికలు. జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు. మళ్లీ ఇంటింటి అభివృద్ధి. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే... పథకాలన్నీ ముగింపు. మళ్లీ మోసపోటమే. ఇదే.. ఇదే.. చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం. ఇదే సాధ్యం కాని హామీలతో చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోలకు అర్థం. ప్రతీ ఒక్కరూ కూడా ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. పొరపాటును చంద్రబాబుకి ఓటేయడం అంటే.. కొండచిలువ నోట్లో తల పెట్టడమే అని గుర్తు పెట్టుకోవాలి. అందరికీ ఈ విషయాలు చెబుతూ.. నా మాటలపై ఆలోచన చేయండని జగన్ పిలుపునిచ్చారు. గత 59 నెలల మీ బిడ్డ పాలనలో గతంలో ఎప్పుడూ లేని విధంగా.. ఏకంగా రూ.2.70 లక్షల కోట్ల రూపాయిలు వివిధ పథకాలకు మీ బిడ్డ 130 సార్లు బటన్ నొక్కితే నేరుగా నా అక్కచెల్లమ్మల ఖాతాల్లోకి, వాళ్ల చేతుల్లోకి జమ అవుతున్నాయి. ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు. మీ బిడ్డ బటన్‌నొక్కడం..నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి వెళ్లడం. మీ బిడ్డ రాక మునుపు, మీ బిడ్డ పాలనకు మునుపు ఈ విధంగా బటన్‌లు నొక్కడం, నేరుగా ఖాతాల్లోకి వెళ్లడం గతంలో ఎప్పుడైనా జరిగిందా? ఆలోచన చేయండి. ఏకంగా.. గతంలో ఎప్పుడూ చూడని విధంగా 2లక్షల 31 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మీ బిడ్డ పాలనలోనే వచ్చాయి. దశాబ్దాలుగా ఉన్న ఉద్యోగాలు 4 లక్షలు. కేవలం 59 నెలల పాలనలోనే రెండు లక్షల ఉద్యోగాలిచ్చాం. గత చరిత్రలో ఇది ఎప్పుడూ జరగలేదని సగర్వంగా చెబుతున్నా. ఇందులో లక్షా 35 వేల మంది మన కళ్లముందు సచివాలయాల్లో కనిపిస్తున్నారు. ఇంతకుముందు అంతా ఎన్నికల మేనిఫెస్టో అంటే ఎన్నికలప్పుడు వస్తారు. రంగురంగుల కాగితాలతో, రంగురంగుల ఆశలకు అబద్దాలకు రెక్కలు కట్టి చెప్పేవారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత ఆ మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే పరిస్థితి. కనీసం వెతికినా దొరికేది కాదు. ఆ సంప్రదాయాన్ని మార్చి, గతంలో ఎప్పుడూ చూడని విధంగా దేశంలోనూ ఎక్కడా చూడని విధంగా.. ఏకంగా 99? హామీలు నెరవేర్చి, ఆ మేనిఫెస్టోను నేరుగా నా అక్కచె÷-లలెమ్మల కుటుంబాలకే పంపించి, మీ బిడ్డ పాలనలో ఇవన్నీ జరిగాయా? లేదా? మీరే టిక్కు పెట్టండి, మీ జగన్ ఇవన్నీ చేశాడు.. మీరే మీ బిడ్డకు ఆశీస్సులు ఇవ్వండి అంటూ మేనిఫెస్టోకు విశ్వసనీయత తీసుకొచ్చింది మీ బిడ్డ పాలనలోనే. ఆలోచేన చేయండి.. ఇది మీ బిడ్డ పాలనలో కాదా?.ఇప్పుడు నేను గడగడా కొన్ని పథకాల పేర్లు మచ్చుకు చెబుతాను.. ఈ పథకాలన్నీ గతంలో ఎప్పుడైనా ఉన్నాయా? ఈ పథకాలన్నీ మీకు అందాయా అని మీరే ఆలోచించండి. గవర్నమెంట్ బడి పిల్లల చేతుల్లో ట్యాబ్‌లు, ఇంగ్లీష్ మీడియం నుంచి ఐబీ దాకా ప్రయాణం, టోఫెల్ క్లాసులు, బైలింగువల్ టెక్ట్స్ బుక్‌లు మన పిల్లల చేతుల్లోనే కనిపిస్తున్నాయి. బడులు తెరిచేసరికే విద్యాకానుక, బడుల్లో గోరుముద్ద, పిల్లల చదువులకు ఆ తల్లులను ప్రోత్సహిస్తూ చరిత్రలో ఎప్పుడూ జరగని రీతిలో ఓ అమ్మ ఒడి.. గతంలో ఉన్నాయా? గతంలో జరిగిందా?. పూర్తి ఫీజులతో...ఏ అక్కా...ఏ చె÷-లలెమ్మా తన పిల్లల చదువుల కోసం అప్పులపాలు అవ్వకూడదని, పెద్ద చదువుల కోసం పూర్తి ఫీజులతో ఒక జగనన్న విద్యాదీవెన, ఓ జగనన్న వసతి దీవెన.. ఇంజనీరింగ్, మెడిసిన్ చదువుతున్న వాళ్లు 93 శాతం ఫీజు రియంబర్స్‌మెంట్ పొందుతున్నది ఈ 59 నెలల కాలంలోనే. ఇంటర్నేషనల్ యూనివర్సిటీలతో ఆన్‌లైన్ సర్టి÷డ్ కోర్సులను డిగ్రీ స్థాయిలో.. ఇలా చదువుల్లో మీ బిడ్డ తెచ్చిన **(మిగతా 7లో )**

# ఇసీ ఉత్తర్వులపై ఒకరోజు స్టే

**13 తరవాతే పథకాలకు నిధుల విడుదల**
**హైకోర్టు ఆదేశాల మేరకు అధికారుల ఏర్పాట్లు**

అమరావతి,మే10: రైతులకు పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ), విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల నిధులను ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు లబ్ధిదారులకు జమచేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అంటే 13న ఎన్నికలు పూర్తయిన తరవాతనే పంపిణీ చేపట్టాలని సూచించింది. మరోవైపు ఈ నెల 13న ఓటింగ్ ముగిసేవరకు ఈ పథకాలకు సంబంధించిన నిధులను జమచేయవద్దంటూ ఈసీ ఈనెల 9న ఇచ్చిన ఉత్తర్వులను 10 వరకు తాత్కాలికంగా పక్కనపెట్టింది. నిధుల పంపిణీకి ఏవిధంగాను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయవద్దని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రవర్తన నియమావళిని అతిక్రమించేలా వేడుకలు నిర్వహించవద్దని.. నేతల జోక్యం లేకుండా చూడాలని తేల్చిచెప్పింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ గురువారం రాత్రి ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. ప్రధాన వ్యాజ్యాలపై కౌంటర్ వేయాలని ప్రతివాదులను ఆదేశించారు. ఈ నెల 13న పోలింగ్ తేదీ ముగిసే వరకు పెట్టుబడి రాయితీ, విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల సొమ్ము రూ.14,165 కోట్లను లబ్దిదారుల ఖాతాల్లో జమచేయకుండా నిలువరిస్తూ 9న ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని, అంతకు ముందు ఈసీ జారీచేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టులో పలువురు వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటిపై గురువారం హైకోర్టులో సుదీర్ఘ విచారణ జరిగింది. ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ వాదనలు వినిపించారు. పోలింగ్ ఈ నెల 13తో ముగుస్తుందని, ఆ తర్వాత రోజు రైతులకు పెట్టుబడి రాయితీ, విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల నిధులను జమచేస్తే అభ్యంతరం లేదన్నారు. ఎన్నికల పక్రియ (జూన్ 6) ముగిసే వరకు నిధులను జమచేయవద్దని గతంలో నిర్ణయం తీసుకున్నామని, రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సమర్పించిన వివరాలను పరిశీలించాక పోలింగ్ ముగిసిన మరుసటి రోజు జమచేయవచ్చని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సమాన అవకాశాలు దెబ్బతీయకుండా, లబ్దిదారులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

# చంద్రబాబు సుడిగాలి ప్రచారాలు



**ఉండి, గన్నవరంలలో పర్యటన**
**గన్నవరంలో వర్షాంలోనూ ప్రచారం**
**సైకో జగన్‌ను ఇంటికి పంపాలని పిలుపు**
**ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని ప్రకటన**

ఏలూరు/గన్నవరం,మే10: ఎన్నికల ప్రచారానికి గడువు దగ్గర పడడంతో టిడిపి అధినేత చంద్రబాబు ప్రచారం ఉధృతం చేశారు. పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటనలతో ప్రచారం చేపట్టారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చాలా దుర్మార్గమైందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ప్రజల ఆస్తులు కొట్టేయడానికి జగన్ సిద్ధమయ్యారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసే బాధ్యత తనదని పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు రఘురామకృష్ణరాజును హింసించారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉండిలో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రాన్ని పాలించేది అహంకారి, దోపిడీదారు, సైకో. మట్టి, ఆస్తులు కొట్టేసిన ఘనుడు జగన్. మద్యంతో వేల కోట్ల రూపాయలు దోచేశారు. సీఎంగా ఉన్నప్పుడు ఇసుకను ఉచితంగా ఇచ్చాను. ప్రజల భూములు కొట్టేయడానికి జగన్ సిద్ధమయ్యారు. మీ ఆస్తులపై కన్నేశారు. వారసత్వంగా వచ్చిన భూమిపై సైకో ఫొటో ఎందుకు. దీనికి మీరు అంగీకరిస్తారా? ఆమోదయోగ్యమేనా? భూమి మీది.. దానిపై పెత్తనం జలగ జగన్ మోహన్‌రెడ్డిది. అధికారంలోకి రాగానే రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలిస్తాం. ఈ ఎన్నికల్లో ఫ్యానుకు, వైకాపాకు ఉరేయాలి. పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయని జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదు' అని చంద్రబాబు అన్నారు. పోలింగ్ రోజున వేసే ఓటుతో తాడేపల్లి ప్యాలెస్ బద్దలవ్వాలని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఏలూరులో జరిగిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగిస్తూ... మీ భూమిపై జగన్ పెత్తనమేంటని నిలదీశారు.వైకాపా ప్రభుత్వ అవినీతి, దోపిడీకి ముగింపు పలకాలని కోరారు.' రాష్ట్ర భవిష్యత్ మార్చుకునేందుకు ఇంకా 3 రోజులే ఉంది అత్యధిక మెజార్టీతో కూటమిఅభ్యర్థులను గెలిపించాలి. గెలుపే ధ్యేయంగా కూటమి కార్యకర్తలు పని చేయాలి. సైకోను సాగనంపడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. రాష్ట్ర ప్రజల జీవితాలు మారాలన్నా,**(మిగతా 7లో )**

## పదవులు, డబ్బులు అడిగనట్లు చెప్పగలరా

**బైబిల్‌పై ప్రమాణం చేయగలరా?**
**మీ కోసం వేలకిలోమీటర్లు పాదయాత్ర చేస్తే ఇదా మీ అభిమానం**
**సోషల్ మీడియా వేదికగా చెల్లిపైనే ఇంత దుష్ప్రచారమా**
**వైఎస్ రాజశేఖర్ రెడ్డి లక్షణాలు ఇవేనా**
**కడపలో మీడియా సమావేశంలో కన్నీరు పెట్టుకున్న షర్మిల**

కడప,మే10(: నేను ఏనాడైనా పదవి కోసం మీ వద్ద చేయా చాచానా..డబ్బులు కోసం అడిగానా అంటూ.. తాను అడిగిన ప్రశ్నలకు సీఎం జగన్ సూటిగా సమాధానం చెప్పాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు, కడప ఎంపీ అభ్యర్థి షర్మిల డిమాండ్ చేశారు. తననపై ఎందుకీ దుష్ప్రచారం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. కడపలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కంటతడి పెట్టుకున్నారు. 'రాజకీయ కాంక్షతోనే కడపలో పోటీ చేస్తున్నానని జగన్ అంటున్నారు. నన్ను రాజకీయాల్లోకి తెచ్చింది జగనన్న కాదా? జైల్లో ఉన్నప్పుడు నన్ను పాదయాత్ర చేయమన్నది మీరు కాదా? నా భర్త, పిల్లల్ని వదిలేసి వేల కిలెమీటర్ల మేర పాదయాత్ర చేశా. మీ భవిష్యత్ కోసం నా కాలికి గాయమైనా వెనక్కి తగ్గలేదు. పాదయాత్ర సమయంలో వైకాపా అంతా నా చుట్టే తిరిగింది. నాకే రాజకీయ కాంక్ష ఉంటే వైకాపాను నేను హైజాక్ చేసేదాన్ని కాదా? కోరినట్టయినా నిరూపించగలరా? మీరు వైఎస్‌ఆర్ కొడుకునని ఎందుకు మర్చిపోతున్నారు? ప్రపంచంలో రాజకీయ విబేధాలు ఉన్నవాళ్లు చాలా మంది ఒకే కుటుంబంలో ఉన్నారు.

## విధి నిర్వహణలో నైతికత, నిష్పక్షపాతం, నిజాయితీ కీలకం

**ఎన్నికల నిర్వహణలో ప్రతి దశా కీలకమే**
**శిక్షణ ఐపీఎస్‌లకు ఎన్నికల పక్రియపై అవగాహన**
**జిల్లా కలెక్టర్ డిల్లీరావు వెల్లడి**

విజయవాడ,మే10: అధికారులకు విధుల నిర్వహణలో నైతికత, నిష్పక్షపాతం, నిజాయితీ కీలకమని.. అదే విధంగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికలను నిర్వహిం చడంలో ప్రతి దశా కీలకమేనని.. కచ్చితమైన విషయ పరిజ్ఞానం, స్పష్టమైన అవగాహన ద్వారా ఎన్నికలను విజయవంతం చేయొచ్చని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. నెల 13న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు, వివిధ అంశాలపై అవగాహన పెంపొందిం చుకోవడంలో భాగంగా జిల్లాకు వచ్చిన ఎనిమిది మంది 2023 బ్యాచ్ శిక్షణ ఐపీఎస్ అధికారులు శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్‌తో కలిసి శిక్షణ ఐపీఎస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రం, జిల్లాకు సంబంధించిన భౌగోళిక, ఆర్థిక, సామాజిక విశిష్టతలను వివరించారు. అదే విధంగా ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల దగ్గరి నుంచి కౌంటింగ్ ముగిసి, ఫలితాలు వెల్లడించే వరకు దశల్లోని కీలక అంశాలను కలెక్టర్ డిల్లీరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా క్షుణ్నంగా వివరించారు. ఎన్నికలకు సంబంధి ంచిన ప్రతి కాన్సెప్టుపైనా పరిజ్ఞానం పెంపొందించు కోవడం, సరైన విధంగా అమలు చేయడం ద్వారా ఎన్నిక లను విజయవంతంగా పూర్తిచేయొచ్చని పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన వెంటనే చెక్‌పోస్టులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ క్రియాశీలత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎక్స్‌పెండిచర్ సెన్సిటివ్ నియోజకవర్గాలు (ఈఎన్‌సీ), ప్రలోభ రహిత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు వీలుకల్పించే ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ అమలు, సీ-విజిల్ యాప్, బ్యాలెట్ రూపకల్పన, ఈవీఎం మేనేజ్‌మెంట్, స్ట్రాంగ్‌రూమ్‌లు వద్ద భద్రత, పోలింగ్ దశలు, పాటు వెబ్‌క్యాస్టింగ్, వీడియోగ్రఫీ, మైక్రోఅబ్జర్వర్లు వంటి సీఏపీఎఫ్ యేతర చర్యలు తదితరాలను వివరించారు.

## ఎపిలో పలుచోట్ల భారీ వర్షం

**చల్లబడ్డ వాతావరణంతో ప్రజలకు ఊరట**

అమరావతి,మే10(: ఏపీలోని పలు జిల్లాలో భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుంది. వర్షం ధాటికి పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. అయితే గన్నవరంలో కూడా భారీ వర్షం పడింది. కాగా.. అల్లూరి జిల్లాలోని పాడేరులో కూడా భారీ వర్షం పడుతుంది. అలాగే కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలోని నిడదవోలు పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. వర్షం ధాటికి గణపతి సెంటర్, ఎర్నగూడెం రోడ్డు జలమయమైంది. కొద్దిపాటి వర్షానికి మోకాళ్ల లోతులో నిడదవోలు గణపతి సెంటర్ మునిగిపోయింది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక రహదారులు అన్నీ జలమయమయ్యాయి. దీంతో ట్రాఫిక్ కు ఇబ్బందులు నెలకొన్నాయి.



# సంపాదకీయం

శనివారం 11-05-2024

## అధికార పార్టీ జేబుసంస్థగా ఎన్నికల కమిషన్ !

రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా..లేనప్పుడు మరోలా మాట్లాడుతూ ఎన్నికల కమిషన్‌ను జేబు సంస్థగా మార్చుకుంటున్న తీరుతో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతోంది. ప్రస్తుతం మనదేశంలో ఎన్నికల వ్యవస్థ మేడిపండు చందంలా తయారయ్యింది. ఎన్నికల నిర్వహణ అన్నది ఓ ఫార్ములా తయారయ్యింది. డబ్బులు విచ్చలవిడిగా వెదజల్లుతూ ఎన్నికల్లో గెలవ గలుగుతున్నారు. సామాన్యులు, మేధావులు, సమాజంలో పేరు ప్రతిష్టలు ఉన్న వారు ప్రజా ప్రతినిధులుగా గెలవడం సాధ్యం కావడంలేదు. రౌడీలు,గూండాలు,హంతకులు డబ్బులు వెదజల్లుతూ.. ఓట్లను కొనుగోలు చేస్తూ గెలుస్తున్నారు. దీంతో నిరంకుశ ప్రభుత్వం ఏర్పడి..ఈసంస్థ స్వేచ్ఛను,సమగ్రతను దెబ్బతీస్తున్నా యి. ఎన్నికల కమిషన్ అనేది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటి. అది పకడ్బందీగా ఎన్నికలను నిర్వహిస్తూ ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా ఉండాలి. అది నిర్వీర్యం అయితే అధికారంలో ఉన్న పార్టీలు స్వారీ చేస్తాయి. ఎన్నికల సంఘం ఎంత నిజాయితీగా, నిర్భీతిగా, నిరంకుశంగా పనిచేస్తే మన వ్యవస్థ అంత పటిష్ఠంగా ఉండగలుగు తుంది. ఎన్నికల కమిషన్‌లో సంస్కరణలు తీసుకు రావాల్సిన సమయం ఆసన్నమైందని రెండేళ్ల క్రితమే సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు మనం గమనించవచ్చు. ముందుగా, ఎన్నికల కమిషనర్ల ఎంపిక ఒక కమిటీ ద్వారా జరగాలి. ఆ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత సభ్యులుగా వుండాలి. ఇప్పుడు కమిషనర్ల ఎంపిక పూర్తిగా ప్రభుత్వం చేతుల్లోనే వుంటోంది. ఇక రెండోది, పదవీ విరమణ చేసిన తర్వాత, కమిషనర్ ఎలాంటి అధికారిక పదవిని చేపట్టరాదన్న నిబంధన కూడా ఉండాలి. గతంలో శేషన్ ఒక్కడే ఒంటిచేత్తో ఎన్నికల సంఘాన్ని నడిపారు. ఎన్నికల వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారు. ఉన్న చట్టాలతోనే ఆయన నిజాయితీతో ముందుకు సాగారు. దీంతో ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా సాగింది. ఆయన తరవాత అలాంటి ప్రయత్నాలు ఎక్కడా జరగడం లేదు. అంతెందుకు ఇప్పటికీ పటిష్టమైన ఓటరు కార్డు విధానం లేదు. పాన్ కార్డు, ఆధార్ కార్డు పటిష్టంగా ఉన్నప్పుడు ఓటరు కార్డు ఎందుకు ఉండకూడదన్న ఆలోచన ఇసి చేయడం లేదు. ఇటీవల కాలంలో భారత ఎన్నికల కమిషన్ తీసుకున్న కొన్ని చర్యలు, అనుసరించిన వైఖరులు...వివాదాస్పదం అయ్యాయి. స్వేచ్ఛగా,సక్రమంగా ఎన్నికలు నిర్వహించే పర్యవేక్షణ కొరవడింది. నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదు. గత కొన్నేళ్ళుగా, ముఖ్యంగా మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణం గానే ఎన్నికల సంఘం వ్యవహరించడం కనిపిస్తోందన్న విమర్శలు బలపడ్డాయి. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తాజాగా చేసిన వ్యాఖ్యలను అనుసరించి ఎన్నికల సంఘాన్ని మరింత బలోపేతం చేయాలి. స్వతంత్రంగా నడిచే సంస్థలా చేయాలి. ఎవరు కూడా వేలు పెట్టరాకుండా చేయాలి. తప్పుచేస్తే ప్రధాన మంత్రిపై సైతం చర్యలు తీసుకునేంత సత్తా ఉన్న ప్రధాన ఎన్నికల కమిషనర్ దేశానికి అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తుల ఎంపిక అవసరమని కూడా పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ల నియామకానికి ప్రస్తుతం నడుస్తున్న వ్యవస్థ సరికాదని, కొలీజియం లాంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ అజరు రస్తోగి, జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ హృషికేశ్ రారు, జస్టిస్ సిటి రవికుమార్‌లతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారించింది. ఎన్నికల సంఘం విధుల పైనా ధర్మాసనం లోతుగానే చర్చించింది. ప్రధానికి వ్యతిరేకంగా ఆరోపణలు వచ్చాయనుకుందాం. సిఇసి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. సిఇసి బలహీనంగా ఉంటే ఎలాంటి చర్యలు తీసుకోలేరు కదా అని ధర్మాసనం పేర్కొంది. సిఇసి ఉన్నత స్థానం రాజకీయ ప్రభావానికి లోనుకాకుండా ఉండాలని కూడా అభిప్రాయపడింది. అంటే స్వతంత్రంగా ఉండాలి. కానీ అలా జరగడం లేదు. సుప్రీం సిజెఐ సభ్యుడిగా ఉండాలన్న సూచనను కేంద్రం పక్కన పెట్టింది. అందువల్ల ఇది పూర్తిగా వ్యవస్థ విచ్ఛిన్నం కిందకే వస్తుందని కూడా గమనించ వచ్చు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా.. ఆ అధికారాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవాలనుకుంటోంది. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ప్రభుత్వం కూడా అన్ని విషయాల్లో తమకు 'యస్' అంటూ తలూపే వ్యక్తినే సిఇసిగా నియమిస్తోంది. అందువల్ల అది స్వతంత్ర సంస్థ ఎలా అవుతుందని గుర్తించాలి. కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి నియామకం కోసం సమ్మిళిత పక్రియ అవసరం. ఈ నియామకం కోసం ఏర్పాటు చేసే కమిటీలో సిజెఐను కూడా సభ్యుడిగా చేర్చాలని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడినా మోడీ ప్రబుత్వం తిరస్కరించింది. తాజాగా జరుగుతున్న ఎన్నికల్లో అనేకచోట్ల నుంచి పుంఖానుపుంఖాలుగా ఫిర్యాదులు వస్తున్నాయి. అయినా చర్యలు మాత్రం కొంతమేరకే తీసుకుంటున్నారు. అందుకే ఎన్నికల కమిషన్‌లో సంస్కరణలు తీసుకు రావాల్సిన సమయం ఆసన్నమైంది. ముందుగా, ఎన్నికల కమిషనర్ల ఎంపిక ఒక కమిటీ ద్వారా జరగాలి. ఆ కమిటీలో భారత ప్రధాన న్యాయ మూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత సభ్యులుగా వుండాలి. ఇప్పుడు ఇ.సి కమిషనర్ల ఎంపిక పూర్తిగా ప్రభుత్వం చేతుల్లోనే వుంటోంది. ఇక రెండోది, పదవీ విరమణ చేసిన తర్వాత, కమిషనర్ ఎలాంటి అధికారిక పదవిని చేపట్టరాదు.

## రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలి



ఆళ్లగడ్డ ప్రతినిధి మే 10 విభారె న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలంటే ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆళ్లగడ్డ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ, తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి లు అన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ఉయ్యాలవాడ మండలం ఆర్ పాంపల్లె గ్రామంలో ప్రజాగళం రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. గ్రామంలోకి చేరుకోగానే గ్రామ నాయకులు వారికి భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెదేపా అభ్యర్థి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ సంక్షేమం కోసం ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైకాపా పాలనకు చరమగీతం పాడాలన్నారు. తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో సంక్షేమం అంటూ మనకు పది రూపాయలు ఇచ్చి ?100 దోచుకుంటున్నారన్నారు. ప్రజలు ఆలోచించాలని మంచికి పట్టం కట్టాలని మే 13న జరిగే ఎన్నికల్లో ఆళ్లగడ్డ తెదేపా అభ్యర్థి భూమా అఖిలప్రియ ను, నంద్యాల పార్లమెంటు టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరిలకు సైకిల్ గుర్తు పై రెండు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ ప్రజా గళం కార్యక్రమంలో లింగందిన్నె సర్పంచ్ ఇరిగెల విశ్వనాథరెడ్డి, గ్రామ నాయకులు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మా మద్దతు జగన్మోహన్ రెడ్డికే రాయలసీమ యునైటెడ్ ఫోర్స్.. రాయలసీమ అభివృద్ధి సమితి



విభారే న్యూస్.. కర్నూల్..మే 10 కర్నూల్ లోని సూరజ్ గ్రాండ్ నందు రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ మరియు రాయలసీమ అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,న్యాయ రాజధానిని కర్నూల్ లో ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన వై ఎస్ ఆర్ సి పార్టీకి రాయలసీమ ప్రజా సంఘాలు, ఉద్యమ సంఘాలు సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరిగింది అని ఈ సమావేశంలో రఫ్ అధ్యక్షుడు తిప్పి రెడ్డి నాగార్జున రెడ్డి తెలిపారు,, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ ఏ ఎస్ జనరల్ సెక్రటరీ బాణా రాఘవ మాట్లాడుతూ అభివృద్ధి వికేంద్రీకరణలో బాగంగా న్యాయ రాజధానిని కర్నూల్ లో ఏర్పాటు చేయడం, నవరత్నాల ద్వారా నిరుపేదలకు సంక్షేమ పథకాలను నేరుగా అందించడం వలన రాయలసీమ ప్రాంతంలో వలసలు దాదాపు ఎనభై శాతం ఆగడం జరిగింది, అంతేకాకుండా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని కట్టడం వలన రాయలసీమ ఆరు జిల్లాలకు నీటి కొరత లేకుండా చేయడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తూ ఉన్న వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు అభినవ శ్రీకృష్ణదేవరాయలు అని అభివర్ణించడం జరిగింది,,సమావేశం అనంతరం న్యాయ రాజధానికి ఈ ప్రభుత్వం కేటాయించిన జగన్నాథ గుట్టపైకి వెళ్లి అక్కడ ప్రస్తుతం నిర్మిస్తున్న జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కూడా మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,,ఈ కార్యక్రమంలో పుట్లూరు బాస్కర్ రెడ్డి, నూర్ మహమ్మద్,, యక్కలూరు రంగనాయకులు,శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్‌ను గౌరవించండి.. ఆ దేశం వద్ద అణుబాంబు ఉన్నది: మణిశంకర్ అయ్యర్



న్యూఢిల్లీ: సీనియర్ కాంగ్రెస్ నేత మణి శంకర్ అయ్యర్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాకిస్థాన్‌తో చర్చలు నిర్వహించాలని, లేదంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన ఇటీవల పేర్కొన్నారు. పాకిస్థాన్ వద్ద అణు బాంబులు ఉన్నాయని, ఒకవేళ మన ప్రభుత్వాలు ఆ దేశాన్ని సతాయిస్తే, అప్పుడు ఆ దేశం మనపై బాంబులు వేసే అవకాశాలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన మణిశంకర్ అయ్యర్ ఇంటర్వ్యూ వైరల్ అయ్యింది. పాకిస్థాన్‌ను మనం గౌరవించాలని, ఎందుకంటే ఆ దేశం వద్ద బాంబు ఉందని, వాళ్లకు మన మర్యాద ఇవ్వకుంటే, వాళ్లు మనపై అణుబాంబును వాడే అవకాశం ఉన్నట్లు అయ్యర్ వెల్లడించారు.పాకిస్థాన్‌తో చర్చలు జరపాలని, కానీ మనవాళ్లు మిలిటరీని వాడుతున్నారని, దీని వల్ల ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని, వాళ్ల దగ్గర బాంబులు ఉన్నాయని, ఓ పిచ్చోడు బాంబులు వేయాలనుకుంటే ఏమవుతుందో తెలుసా అని ఆయన అన్నారు. బాంబు మన దగ్గరా ఉన్నాయని, ఒకవేళ లాహోర్‌పై బాంబు పడితే, దాని రేడియేషన్ 8 సెకన్లలో అమృత్‌సర్ చేరుతుందన్నారు.మణిశంకర్ అయ్యర్ వ్యాఖ్యలను బీజేపీ తప్పుపట్టింది. ఇది కాంగ్రెస్ ఐడియాలజీని ప్రతిబింబిస్తుందని బీజేపీ ఆరోపించింది. అయ్యర్ వీడియోను కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తన ఎక్స్ అకౌంట్‌లో షేర్ చేశారు. పాకిస్థాన్‌కు సపోర్టు పెరుగుతోందని, ఇది రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఐడియాలజీ అని ఆయన విమర్శించారు. సియాచిన్‌ను వదిలేసుకునేందుకు ఆ పార్టీ సిద్ధమైందన్నారు. ప్రజల్ని విభజించి, అబద్ధాలు చెప్పి, ఫేక్ గ్యారెంటీలు ఇస్తున్నారని, పేదలను తప్పుదారి పట్టిస్తున్నారని మంత్రి ఆరోపించారు.

## 40 కుటుంబాలు టీడీపీ లో చేరిక



ఆళ్లగడ్డ ప్రతినిధి మే 10 విభారె న్యూస్ :- నియోజవర్గంలోని చాగలమర్రి మండలం నేలంపాడు గ్రామనికి చెందిన 40 కుటుంబాలు శుక్రవారం టిడిపి చేతపుచ్చుకున్నాయి. అందులో భాగంగా అల్లి సాబ్ గారి చిన్న పక్రుద్దీన్, పెద్ద హుస్సేన్ వలి, అబ్దుల్ రెహమాన్, గుండాల్ సాబ్ గారి మాబు షరీఫ్, పార్మీన్, మహాబీపీర్, ఫాతిమా, హుస్సేన్ బి తోపాటు మరో 40 కుటుంబాలు భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో వైసీపీ నుండి టీడీపీ లో చేరారు. ఈ సందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చకపోవడంతో ఈ ప్రభుత్వంపై విసుగెత్తిన ప్రజలు టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నారన్నారు. తెదేపాలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.తమ మీద నమ్మకంతో టిడిపిలో చేరిన ప్రతి ఒక్కరికి అన్నివేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ





ఆళ్లగడ్డ ప్రతినిధి మే 10 విభారె న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి వస్తే రైతులకు 2000 రూపాయలు రుణమాఫీ చేస్తామని ఆళ్లగడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ భాష అన్నారు. ఈ సందర్భంగా ఆయన తమ కార్యకర్తలతో కలిసి ఆళ్లగడ్డ పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ కాంగ్రెస్ అభ్యర్థి హుస్సేన్ బాష మాట్లాడుతూ ప్రతి ఇంటి తలుపుతట్టి మేమున్నామని, భరోసా కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోని క్షుణ్ణంగా వివరిస్తూ వివరిస్తు హస్తం గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. టిడిపి కి ఓటేసినా వైసిపికి ఓటు వేసినా బిజెపి కి వేసినట్టేనని గత 10 సం. లుగా బిజెపి తో కలిసి వైసీపీ, టిడిపి వైకాపా లు రాష్టానికి తీవ్ర అన్యాయం చేసాయని, రైతులకు 2 లక్షల రుణమాపీ చేస్తామని, ఉచితంగా గ్యాస్ సిలిండర్ లు ఇస్తామని, మహిళ మణులందరకి దేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి అకౌంట్ లో సంవత్సరానికి లక్ష రూపాయలు జమ చేస్తామని తెలియజేసారు. ప్రజల నుండి విశేష స్పందన లభించడంతో ఆళ్లగడ్డ గడ్డపై కాంగ్రెస్ జెండా యెగిరించి పూర్వవైభవం తెస్తామని ఆశాభావం ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బరగోడ్ల హుస్సేన్ బాషా ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల మండలం అధ్యక్షులు పసుపులేటి లక్ష్మి నరసింహుడు, రుద్రవరం మండలం అధ్యక్షులు శ్రీనివాసులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి వేస్లీ,డీసీసీ కార్యదర్శిలు మహబూబ్ భాష, నజీర్ భాష, సిరివెళ్ల కన్వీనర్ సలీం బాష, ఉయ్యాలవాడ మండలం అధ్యక్షులు దస్తగిరి, తదితరులు అభిమానులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అటవీ అధికారులు, పోడుదారుల మధ్య ఘర్షణ.. పరిస్థితి ఉద్రిక్తం

కుమ్రంభీం ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం తుంగెడ అటవీ ప్రాంతంలో పోడుదారులు, అటవీ శాఖ అధికారుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అక్రమంగా పోడు వ్యవసాయం చేస్తున్నారనే సమాచారం మేరకు అటవీ అధికారులు తుండెడ గ్రామం చేరుకున్నారు. అటవీశాఖ భూముల్లో పోడు వ్యవసాయం కోసం చెట్లు నరుకుతున్న గ్రామస్తులను అధికారులు అడ్డుకున్నారు.దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పరస్పరం దాడులకు పాల్పడటంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కాగా, అక్రమంగా అటవీ భూములను సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# వైసీపీకి టాలీవుడ్ రెడ్ ఫ్లాగ్

విజయవాడ, మే 10 వైసిపి పై తెలుగు చిత్ర పరిశ్రమలో తిరుగుబాటు ప్రారంభమైందా? ఎన్నికల్లో ప్రభావం చూపుతోందా? ఒక్కొక్కరు పవన్ కు మద్దతు తెలపడానికి అదే కారణమా? ఈ రెండు రోజుల్లో మరింత మంది ముందుకు వస్తారా? బాహాటంగా మద్దతు ప్రకటిస్తారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. పిఠాపురంలో పవన్ ను గెలిపించాలని చిరంజీవి ప్రత్యేక వీడియో ప్రకటించిన తర్వాత.. యువ హీరోలంతా పవన్ కు మద్దతు ప్రకటించారు. నాని, తేజ సజ్జా, రాజ్ తరుణ్ , సంపూర్ణేష్ బాబు ఇలా ఒక్కొక్కరు ప్రత్యేక ప్రకటనలు విడుదల చేశారు. ఇప్పుడు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ అయితే ఏకంగా వైసీపీని ఓడించాలని పిలుపునిచ్చారు. వైసీపీ శ్రేణులను ఉగ్రవాదులుగా పేర్కొన్నారు.అయితే చిత్ర పరిశ్రమ విషయంలో వైసీపీ సర్కార్ ఎన్ని రకాలు ఇబ్బందులు పెట్టాలో అంతలా పెట్టింది. ముఖ్యంగా టిక్కెట్ల ధర పెంపు విషయంలో అడ్డగోలుగా వ్యవహరించింది. వైసీపీ మంత్రులు అయితే స్థాయికి మించి స్పందించారు. మెగాస్టార్ లాంటి వ్యక్తులను సైతం అవమానపరిచారు. కొందరు సినీ పరిశ్రమ వ్యక్తులతో కలిసి చిరంజీవి జగన్ ను ఆశ్రయించారు. ఆ సమయంలో దొడ్డి దారిన ఫోటోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. సినీ పరిశ్రమ కోసం చిరంజీవి జగన్ ను బతిమిలాడుతున్న వీడియో ఒకటి బయటకు వచ్చింది. సగటు సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఆ వీడియోను చూసి చాలా బాధపడ్డాడు. అప్పటి నుంచే వైసీపీ సర్కార్ పై వ్యతిరేక భావన అలవర్చుకున్నారుగత ఎన్నికల్లో చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తులు వైసీపీకి మద్దతు ప్రకటించారు. టిడిపి సానుభూతిపరులైన చిత్ర పరిశ్రమ ప్రముఖులు సైతం సైలెంట్ అయ్యారు. దానికి కారణం తెలంగాణలో కెసిఆర్ సర్కార్ అప్పట్లో అధికారంలో ఉండడమే. జగన్ కు అత్యంత సన్నిహితుడిగా మిగిలిన కేసీఆర్ నుంచి వచ్చిన ఆదేశాలతోనే చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తులు వైసీపీకి అండగా నిలిచారు. అయితే నేడు ఆ పరిస్థితి లేదు. ప్రస్తుతం రేవంత్ అధికారంలో ఉండడంతో.. చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు తమ మనసులో ఉన్న మాటను బయట పెడుతున్నారు. ఏపీలో తమకు నచ్చిన రాజకీయ పార్టీలకు మద్దతు ప్రకటిస్తున్నారు. అందులో భాగంగానే నలుగురు కుర్ర హీరోలు పవన్ కళ్యాణ్ కు బాహాటంగానే మద్దతు ప్రకటించగలిగారు.తాజాగా స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ తన మనసులో ఉన్న బాధను, అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చిత్ర పరిశ్రమలో పవన్ కళ్యాణ్ కు త్రివిక్రమ్ శ్రీనివాస్ అత్యంత సన్నిహితుడు. ఆయనతో సూపర్ డూపర్ హిట్ చిత్రాలను రూపొందించారు. అటు వ్యక్తిగతంగా కూడా పవన్ అంటే త్రివిక్రమ్ అభిమానిస్తారు. ఒకానొక దశలో ఆరాధిస్తానని చెప్పుకొచ్చారు. అటు పవన్ కళ్యాణ్ సైతం చిత్ర పరిశ్రమలో త్రివిక్రమ్ శ్రీనివాస్ తనకు అత్యంత ఆప్తుడని చెప్పుకొచ్చారు. అయితే పవన్ పై అభిమానంతో త్రివిక్రమ్ శ్రీనివాస్ జనసేన కోసం ఒక పాట రాశారు. అప్పటి నుంచి వైసీపీ టార్గెట్ చేసుకుంది. సోషల్ మీడియాలో త్రివిక్రమ్ పేరు, పర్సనల్ ఫోన్ నెంబర్ పెట్టడంతో.. ఆయనకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి 5000 కాల్స్ వచ్చినట్లు పేర్కొన్నారు. ఇలా ఫోన్ చేస్తున్నవారు తిట్ల దండకాన్ని, శాపనార్థాలు పెట్టినట్లు త్రివిక్రమ్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వైసీపీని ఓడించాలని త్రివిక్రమ్ శ్రీనివాస్ స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు. మొత్తానికైతే తెలుగు చిత్ర పరిశ్రమను వైసిపి చేజేతులా ప్రత్యర్థిగా మార్చుకుంటుంది. పోలింగ్ కు ముందు సినీ పరిశ్రమ పెద్దలు మరింత మంది ముందుకు వచ్చి తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే అవకాశం ఉంది.తాజాగా స్టైలిష్ స్టార్తాజాగా మెగా కాంపౌండ్ లో ఉండే స్టయిలిస్ట్ స్టార్ అల్లు అర్జున్ కూడా తన మామయ్యకు మద్దతుగా నిలిచారు. ప్రచారం చేయకపోయినా ఆయన తన మద్దతు పవన్ కళ్యాణ్ కే అంటూ ఆయన ప్రకటించారు. స్టయిలిస్ట్ స్టార్ అల్లు అర్జున్ పవన్ కు మద్దతు ప్రకటించడంతో ఫ్యాన్స్ మరింతగా పవన్ కళ్యాణ్ కు వెంట నడుస్తారని చెబుతున్నారు. అల్లు అర్జున్ ట్వీట్ చేస్తూ "మా ప్రేమ అభిమానం ఎప్పుడు మీతోనే ఉంటాయని అన్నారు. హీరో నాని కూడా పవన్ కు మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే.ఇక పవన్ తో కలిసున్న ఫొటోను ట్విట్టర్ లో షేర్ చేసిన సంపూర్ణేష్ బాబు .. 'ఎన్ని అడ్డంకులు వచ్చినా .. ప్రజాపోరాటం నుంచి వెనక్కు తగ్గని మీ పోరాటపటిమ ఎప్పటికీ స్ఫూర్తి , రానున్న ఎన్నికలలో జనసేనానికి అన్ని శుభాలు జరగాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను సదా మీ ప్రేమకి బానిస. మీ సంపూర్ణేష్ బాబు' అని రాసుకొచ్చారు.

# తిరుపతిలో జనసేనకు మైనస్

తిరుపతి, మే 10,జనసేన పార్టీ ప్రస్తుత ఎన్నికల్లో 21 స్థానాల్లో పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. దీనిలో పవన్ కల్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురం పరిస్తితిని పక్కన పెడితే.. 20 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములు ఎలా ఉన్నా యనేది ఆసక్తిగా మారింది. ఇతర నియోజకవర్గాల్లో ముఖ్యంగా ఫస్ట్ ఓడిపోయే సీటు ఇదే నంటూ.. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ సీటును జనసేనకు ఇచ్చి టీడీపీ కూడా తప్పు చేసిందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. అదే.. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం. జాతీయ, రాష్ట్ర స్థాయి.. స్థానిక స్థాయిలో ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతికి ఎంతటి విశిష్టత ఉందో చెప్పక్కర్లేదు. వైసీపీ నుంచి వచ్చిన నేతకు సీటు ఇవ్వడమే అది పెద్ద తప్పుగా కూటమిలోని పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే ఇక్కడ జనసేన పోటీ చేస్తుండడంతో ఎవరు గెలుస్తారన్న దానిపై చాలా సర్వేలు నడుస్తున్నాయి. వాటిలో చాలా సర్వేలు జనసేనకు అనుకూలంగా వస్తున్నాయి. తిరుపతి అసెంబ్లీ పరిధిలోని తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్ మండలాలను తీసుకుంటే.. గత ఎన్నికల వరకు కూడా..తిరుపతి రూరల్ పరిధిలో టీడీపీకి బలమైన కేడర్ ఉంది. ఇదే ఆ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచింది. అలాంటి రూరల్ మండలాల్లోనూ.. వైసీపీ మాటే వినిపిస్తుండటం.. ముఖ్యంగా భూమన అభినయ్ రెడ్డి గురించి పాజిటివ్ టాక్ రావడం గమనార్హం. ఇక, తిరుపతి అర్బన్ లో ఎలానూ.. భూమన కుటుంబానికి మంచి పట్టుంది. ఇక్కడ ఆయనకే ప్రజలు జేజేలు పలుకుతున్న పరిస్థితి కనిపిస్తోంది.కానీ, ఎటొచ్చీ.. బీజేపీకి అంతో ఇంతో మద్దతు ఉన్న అర్బన్ ప్రాంతంనూ ఇక్కడి ప్రజల్లో బీజేపీ మాట వినిపించడంలేదు. జనసేన మాట కూడా.. వినిపించడం లేదు.దీనికి కారణం.. జనసేన తరఫున ఎక్కడో చిత్తూరు నుంచి తీసుకువచ్చిన ఆరణి శ్రీనివాసులకు.. టికెట్ ఇవ్వడం.. ఇచ్చే ముందు.. కనీసం తమతో చర్చించలేదన్న వాదన వినిపిస్తుండడం వంటివి పెద్ద మైనస్ అయింది. ఇక, పవన్ నేరుగా రంగంలోకి దిగి బుజ్జగించినా.. ఆ తరహా కలివిడి అయితే.. నేతల మధ్య కనిపించడం లేదు. జెండాలు పట్టుకుని తిరుగుతున్నప్పటికీ కనీసం వారి కుటుంబ సభ్యులకు కూడా జనసేన అభ్యర్థికి ఓటు వేయాలని చెప్పకపోవడం ఈనేతల స్పెషాలిటీ.. అంటే పార్టీలో ఉంటూనే జనసేన అభ్యర్థికి సహాయ నిరాకరణ చేస్తున్నట్లే కనిపిస్తుంది. అటు టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మతో పాటు ఇతర నేతలు కూడా అంటీముట్ట నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇది జనసేనకు తొలి ఎదురు దెబ్బ. అంతేకాదు.. కూటమి పార్టీల ఓట్లు కూడా.. జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులకు బదిలీ అయ్యే అవకాశం పరిస్థితి కనిపించడం లేదు. మొత్తంగా చూస్తే.. జనసేన ఓడిపోయే తొలి స్థానం తిరుపతేనని... అసలు జనసేన ఈ సీటే గెలిస్తే ఆ పార్టీకి 21కు 18 సీట్లు పక్కాయే అంటున్నారు. దీంతో ఇది చూసిన తర్వాతనే చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలసి తిరుపతిలో రోడ్ షో చేశారు. సభను నిర్వహించారు. అయినా పరిస్థితిలో మాత్రం మార్పు లేదంటున్నారు.

# చంద్రబాబు సుడిగాలి ప్రచారాలు

మెదటిపేజీ తరువాయి...

రైతులకు సాగు నీరు అందాలన్నా, గిట్టుబాటు ధర రావాలన్నా, పిల్లల భవిష్యత్ బాగుండాలన్నా, రాష్ట్రం నుంచి 'జె బ్రాండ్'లు పూర్తిగా పోవాలన్నా, కరెంట్ ఛార్జీల మోత తప్పాలన్నా అందరూ ఓటు వేసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి ' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. తాడేపల్లిలో పెద్ద సైకో.. గన్నవరంలో పిల్ల సైకో ఉన్నారని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. కృష్ణా జిల్లా గన్నవరంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో వర్షంలో తడుస్తూనే చంద్రబాబు ప్రసంగించారు. రాజకీయ రౌడీలను తుంగలో తొక్కేస్తామని హెచ్చరించారు. గన్నవరం తెలుగుదేశం పార్టీకి కంచుకోట.. 9 సార్లు ఎన్నికలు జరిగితే ఇండిపెండెంట్తో కలిపి 8 సార్లు తెదేపా విజయం సాధించిందన్నారు. అమెరికాలో పనిచేసిన వ్యక్తి యార్లగడ్డ వెంకట్రావు.. ప్రజలకు సేవ చేసేందుకే ఆయన గన్నవరం నుంచి పోటీ చేస్తున్నారని తెలిపారు. ఎంపీ అభ్యర్థి బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నవరత్నాల పేరుతో జగన్ మోసం చేశారు. ప్రజల ఆస్తులపై జగన్ ఫొటో ఎందుకు? కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తా. రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు ఇస్తాం. వైకాపా రెండోసారి అధికారంలోకి వస్తే మీ భూమి మీది కాదు. భూములు అమ్మాలన్నా..కొన్నాలన్నా జగన్ అనుమతి తీసుకోవాల్సిందే. ఆస్తులు కొట్టేయడానికి కొత్త మార్గం ఎంచుకున్నారు. ప్రైవేట్ వ్యక్తులను టైటిల్ రిజిస్ట్రేషన్‌కు పెట్టారా.. లేదా? మీ ఆస్తులకు భద్రత కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి. వైకాపాకు ఓటేస్తే మీ ఇంటికి గొడ్డలి వస్తుంది. ఫ్యాన్‌కు ఓటు వేస్తే.. మీ మెడకు ఉరే. ప్రభుత్వ ఉ ద్యోగులను వైకాపా వేధించింది. అందుకే ఉద్యోగుల్లో నూటికి 90మంది కూటమికి ఓటేశారు' అని చంద్రబాబు తెలిపారు. భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తెదేపా, భాజపా, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు తరలి రావడంతో గన్నవరం జనసంద్రంగా మారింది. తెలుగుదేశం కంచుకోట గన్నవరంలో వైసీపీ సైకోల ఆటలు ఇక సాగవని చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ తిరిగితే ప్రజల మెడకు ఉరేనని అన్నారు. ప్రజాగళం వేదికగా వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ పై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. రేపు వైసీపీ అభ్యర్థులు పంచే డబ్బును ప్రజాచైతన్యంతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. డిపాజిట్లు కూడా రాకుండా వైసీపీ అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. ఎగిరెగిరి పడుతున్న పిల్ల సైకో వంశీ తోక కత్తిరిస్తానని చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టిన దుర్మార్గుడు ఎమ్మెల్యే వంశీ అని మండిపడ్డారు. కూటమి శ్రేణుల స్ఫూర్తి చూసి వరుణదేవుడు సైతం చిన్నబోయాడని అన్నారు.

# ముద్రగడ తో లాభమా...నష్టమా

కాకినాడ, మే 10, ముద్రగడ పద్మనాభంతో వైసీపీకి లాభమా? నష్టమా? అన్న బలమైన చర్చ నడుస్తోంది. కేవలం కాపు సామాజిక వర్గం నుంచి జరిగే నష్టాన్ని నియంత్రించేందుకు ముద్రగడను వైసీపీలో చేర్చుకున్నారు జగన్. ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించారు. ముఖ్యంగా పిఠాపురంలో వైసీపీ అభ్యర్థి వంగా గీత గెలుపునకు అవసరమైన వ్యూహాలను అమలు చేయాలని సూచించారు. కాపు సామాజిక వర్గాన్ని వైసీపీ వైపు టర్న్ అయ్యేలా చూడాలని కోరారు. అయితే ముద్రగడ వ్యవహరిస్తున్న తీరుతో పవన్ హైలెట్ అవుతున్నారు.కాపు సామాజిక వర్గం నేతగా, కాపు ఉద్యమ నేతగా ముద్రగడ పద్మనాభం కు మంచి పేరు ఉంది. అందుకే జగన్ సైతం వైసీపీలోకి రప్పించారు. ముద్రగడతో వైసీపీకి కాపు ఓట్లు మళ్ళించేలా ప్రయత్నం చేశారు. అయితే ముద్రగడ వ్యాఖ్యలు చూస్తే దారుణంగా ఉంటున్నాయి. పవన్ పిఠాపురంలో ఓడిపోకపోతే తన పేరు పద్మనాభ రెడ్డి గా మార్చుకుంటానని శపథం చేశారు. అయితే కుల ఉద్యమ నాయకుడిగా.. తన పేరు చివర తోకను.. మరో కులానికి జత చేయడం విమర్శలకు తావిచ్చింది. ఇప్పటికే జగన్మోహన్ రెడ్డికి అనుకూలంగా ఉ ండేందుకు కాపు ఉద్యమాన్ని తాకట్టు పెట్టారన్న విమర్శ ముద్రగడపై ఉంది. ఇప్పుడు అదే రెడ్డి పేరును.. తన పేరు చివరన పెట్టుకుంటానని చెప్పడం కొంచెం అతిగా మారింది.తన విషయంలో ముద్రగడ అనుచితంగా ప్రవర్తిస్తున్నా పవన్ మాత్రం.. ముద్రగడ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. జనసేనలో చేరేందుకు ముద్రగడ కుమార్తె, అల్లుడు ముందుకు వచ్చినప్పుడు పవన్ సున్నితంగా వారించారు. ముద్రగడను పల్లెత్తు మాట అనకుండా సహనాన్ని ప్రదర్శించారు.



ఆయన పెద్దరికాన్ని ప్రస్తావిస్తూ తనకున్న గౌరవ భావాన్ని ప్రదర్శించారు. ఆయనను ఇంటికి వెళ్లి మరీ కలుస్తానని చెప్పిన పవన్.. ఆయన తనను అనే మాటలను పెద్దగా తీసుకోనని.. ఇంట్లో పెద్దోళ్ళు ఒక మాట అంటే భరించలేమా? అంటూ చెప్పడం విశేషం.కాపు కులం ఓట్లను టార్గెట్ చేసే క్రమంలో.. తానే కాపులకు పెద్దగా తనకు తాను ఊహించుకుంటున్నారు ముద్రగడ. ఈ క్రమంలో అదే సామాజిక వర్గంలో డ్యామేజ్ అవుతున్నారు. వైసిపిని డ్యామేజ్ చేస్తున్నారు.అయితే పవన్ అలా హుందాగా ప్రవర్తించారో లేదో.. నీ ముగ్గురు భార్యలకు టిక్కెట్ ఇప్పిస్తానంటూ పవన్ పై మరోసారి విరుచుకుపడ్డారు ముద్రగడ. అయితే ముద్రగడ చేస్తున్న వ్యాఖ్యలతో వైసిపి కి డ్యామేజ్ అవుతోందని.. కాపు ఓట్లు కూటమి వైపు టర్న్ అవుతున్నాయని కాపు పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముద్రగడతో వైసీపీకి నష్టమని ఆ పార్టీకి చెందిన కాపు సామాజిక వర్గం అభ్యర్థులు చెబుతున్నారు. మొత్తానికైతే జగన్ ఇచ్చిన టాస్క్ ను తప్పుతున్నారు ముద్రగడ. తిరిగి ఆ పార్టీకే అంతులేని నష్టాన్ని చేకూరుస్తున్నారు. జూన్ 4 తర్వాత కానీ ముద్రగడ వ్యాఖ్యలతో ఏ స్థాయిలో డ్యామేజ్ జరిగిందో తెలియని పరిస్థితి. కనీసం ఈ రెండు రోజులపాటు అయినా ముద్రగడ నోటికి తాళం వేయాలని కాపు సామాజిక వర్గం అభ్యర్థులు కోరుతున్నారు.

# బాబాయ్, అబ్బాయ్ పట్టు నిలబెట్టుకుంటారా

శ్రీకాకుళం, మే 10, శ్రీకాకుళం జిల్లాలో కింజరాపు కుటుంబానిది సుదీర్ఘ రాజకీయ నేపథ్యం. దివంగత నేత ఎర్రం నాయుడు ఆ కుటుంబం నుంచి పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. అయితే అంతకంటే ముందే ఎర్రం నాయుడు పెదనాన్న కృష్ణమూర్తి హరిశ్చంద్ర పురం ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టారు. టిడిపి ఆవిర్భావంతో ఎర్రం నాయుడు ఆ పార్టీలో చేరారు. అంచెలంచెలుగా ఎదిగి కేంద్ర మంత్రి స్థాయికి చేరారు. తెలుగుదేశం పార్టీలో నెంబర్ 2 గా ఎదిగారు. ఎర్రం నాయుడు జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించడంతో.. ఆయన సోదరుడు అచ్చెనాయుడు ఆయన ఖాళీ చేసిన ఎమ్మెల్యే సీటుకు పోటీ చేసి గెలుపొందారు. ఎర్రన్న అకాల మరణంతో కుమారుడు రామ్మోహన్ నాయుడుపొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు.2014లో తొలిసారిగా ఎంపీ అయ్యారు. 2019లో జగన్ ప్రభంజనాన్ని తట్టుకొని బాబాయ్ టెక్కలి నుంచి అసెంబ్లీకి, అబ్బాయి శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. ఇప్పుడు మరోసారి ఇద్దరు బరిలోకి దిగారు.అయితే వీరిద్దరిని ఓడించాలని జగన్ కృత నిశ్చయంతో ఉన్నారు. గట్టి అభ్యర్థులను బరిలోదించారు. సామాజిక సమీకరణలకు పెద్దపీటవేశారు. అచ్చన్నపై దువ్వాడ శ్రీనివాసును, రామ్మోహన్ నాయుడు పై పేరాడ తిలక్ ను ప్రయోగించారు. పక్కాగా వర్కౌట్ అవుతుందని భావించారు. దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్ ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో.. కాళింగ సామాజిక వర్గం పోలరైజ్ అవుతుందని భావించారు. దీంతో టెక్కలి నుంచి పోటీ చేస్తున్న అచ్చన్న ఓటమి ఖాయమని ఒక నిర్ణయానికి వచ్చారు. కాళింగ సామాజిక వర్గమంతా ఏకమై వైసీపీకి మద్దతు తెలిపితే రామ్మోహన్ నాయుడు ఓడిపోతారని కూడా భావించారు. కానీ కాళింగులలో బలమైన చీలిక కనిపిస్తోంది. తెలుగుదేశం పార్టీ వైపు 50% కాళింగులు మొగ్గు చూపడంతో జగన్ ప్రయత్నానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయి.టెక్కలి నియోజకవర్గానికి చెందిన కేంద్ర మాజీ మంత్రి కృపారాణి కాళింగ సామాజిక వర్గానికి చెందినవారే. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో ఉన్న కృపారాణిని జగన్ వైసీపీలోకి ఆహ్వానించారు. సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్లలో ఎమ్మెల్సీ, రాజ్యసభ పదవుల ప్రకటన సమయంలో కృపారాణి పేరు పరిగణలోకి తీసుకోవడం, తరువాత మరిచిపోవడం ఆనవాయితీగా వస్తోంది. అయితే శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం నుంచి తనకు అవకాశం దక్కుతుందని కృపారాణి భావించారు. లేకుంటే టెక్కలి అసెంబ్లీ స్థానాన్ని అయినా కేటాయిస్తారని భావించారు. కానీపేరు పరిగణలోకి తీసుకోలేదు. తీవ్ర మనస్థాపానికి గురైన కృపారాణి టిడిపిలో చేరతారని ప్రచారం జరిగింది. కానీ కాంగ్రెస్ పార్టీలో చేరి.. కాళింగ సామాజిక వర్గ ఓట్లు చీల్చాలని ఆమె బలంగా నిర్ణయించుకున్నారు.ప్రస్తుతం శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు గాను.. అన్ని నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయి. శ్రీకాకుళం, పాతపట్నం నియోజకవర్గాల్లో కొత్త అభ్యర్థులకు ఇవ్వడంతో మాజీ ఎమ్మెల్యేలు అసంతృప్తి స్వరం వినిపించారు. కానీకొద్ది రోజులకే మెత్తబడ్డారు.అక్కడ పరిస్థితి చల్లబడింది. టిడిపి క్యాడర్ సైతం బలంగా పనిచేస్తోంది. దీంతో ఎంపీ రామ్మోహన్ నాయుడుకే ఎడ్జ్ కనిపిస్తోంది. టెక్కలిలో సైతం అచ్చన్న బలమైన స్థితిలో ఉన్నారు. దువ్వాడ శ్రీనివాస్ కు సొంత పార్టీ నుంచే ఆశించిన స్థాయిలో సహకారం అందడం లేదు. ఆయన భార్య సైతం దువ్వాడ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారు.

# గంటల్లో ముగియనున్న ప్రచారం..ఓట్ల వేటలో ప్రధాన పార్టీలు

సార్వత్రిక సమరం (2024) తుది దశకు చేరుకుంది. ఈనెల 11వ తేదీతో ప్రచారం ముగియనుంది. ప్రజారానికి ఇంకా కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉండటంతోఅభ్యర్థులు 'సమయం లేదు మిత్రమా' అంటూ శ్రేణులను ఓటర్ల చెంతకు పరుగులు పెట్టిస్తున్నారు. పాంప్లెట్లు, న్యూస్ పేపర్లు,బ్రోచర్లు వంటి ప్రచారాలతో పాటు, సోషల్ మీడియా డిజిటల్ మీడియాని విస్తృతంగా ప్రచారానికి వినియోగిస్తున్నారు. డిజిటల్ స్క్రీన్ లతో వాహనాలు ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారు. ఐ వి ఆర్ ఎఫ్ కాల్స్ ద్వారా ప్రచారం చేస్తున్నారు. నాయకులు తమవంతు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఆఖరి ఓటును కూడా తమకే వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఇప్పటికే సేకరించిన నాయకులు వారిని రప్పించి ఓటు బలాన్ని పెంచుకోవాలని భావిస్తున్నారు. ఇప్పటికే గ్రామానికి ఇద్దరు చొప్పున బాధ్యులను నియమించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పడిన ఓట్ల ఆధారంగా, ఆయా ప్రాంతాలపై ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి.

# విశ్వసనీయతకు మీ బిడ్డ నిదర్శనం

మెదటిపేజీ తరువాయి...

విప్లవాలు గతంలో ఎప్పుడైనా జరిగాయా? ప్రతీ ఒక్కరూ ఆలోచన చేయండి. 15 ఏళ్ల తర్వాత.. ఐబీ సర్టిఫికెట్ పదో తరగతి పాసైతాడు. మరో మూడేళ్లకు డిగ్రీ చేసి.. అంతర్జాతీయ యూనివర్సిటీల నుంచి కోర్సులతో పట్టా పుచ్చుకుంటాడు. అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతూ.. ఉద్యోగాలకు అప్లికేషన్ పెట్టుకుంటే ఎలా ఉంటుంది. పేదల భవిష్యత్తు మారాలి.. అందుకు మీ బిడ్డ అడుగులు వేయడం ఎంత అవసరమో ఆలోచన చేయండి. గతంలో ఎన్నడూ జరగని విధంగా, చూడని విధంగా.. నా అక్కచెల్లెమ్మలను వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడాలని, వాళ్లకు ఏదో ఒక ఆదాయాలు ఉండాలని, అక్కచె÷-లలెమ్మలకు.. ఒక ఆసరా, చేయూత, సున్నావడ్డీ, కాపునేస్తం, ఈబీసీ నేస్తం, నా అక్కచె÷-లలెమ్మల పేరిట 31 లక్షల ఇళ్ల స్థలాలు వారిపేరిట రిజిస్ట్రేషన్ చేయించే కార్యక్రమంతో పాటు అందులో 20 లక్షల ఇళ్లు కడుతున్న కార్యక్రమం కూడా చేపట్టాం. అక్కచె÷-లలెమ్మల కోసం ఇంతగా ఆలోచన చేసిన ప్రభుత్వం..మహిళా సాధికారత కోసం ఇంతగా పట్టించుకున్న ప్రభుత్వం గతంలో ఎప్పుడైనా చూసారా? నా అవ్వాతాతలకు ఇంటికే రూ.3000 పెన్షన్ గతంలో ఎప్పుడైనా జరిగిందా?. ఇంటి వద్దకే రేషన్. ఇంటి వద్దకే పౌర సేవలు. ఇంటి వద్దకే పథకాలు రావడం.. గతంలో ఎప్పుడైనా జరిగాయా?. రైతన్నలకు పెట్టుబడికి సహాయంగా రైతుభరోసా ఎప్పుడైనా జరిగిందా అని అడుగుతున్నాను. రైతన్నలకు ఓ ఉచిత పంటలబీమా, సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ, పగటి పూటే 9 గం.ల ఉచిత విద్యుత్, ఒక ఆర్బీకే వ్యవస్థ...ఇవన్నీ గతంలో ఎప్పుడైనా జరిగాయా? అని అడుగుతున్నాను. స్వయం ఉపాధికి తోడుగా ఉంటూ.. సొంత ఆటోలు, టాక్సీలు నడుపుతున్న డ్రైవరన్నలకు ఓ వాహన మిత్ర, నేతన్నలకో నేతన్న నేస్తం, మత్స్యకారులకు ఓ మత్స్యకార భరోసాతో పాటు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవాళ్లకు, పక్కనే తోపుడు బళ్లలో ఉన్నవాళ్లకు, ఇడ్లీ కొట్టు పెట్టుకున్న వాళ్లకు, శ్రమజీవులకు తోడుగా ఉంటూ ఓ చేదోడు, ఓ తోడు అనే పథకం అందిస్తున్నాం. లాయర్లకు ఒక లా నేస్తం. ఇలా పేదలకు తోడుగా ఉంటూ.. స్వయం ఉపాధి రంగంలో ఇంత మందికి తోడుగా ఉంటున్న పరిస్థితి గతంలో ఎప్పుడైనా జరిగాయా?. ఈ పథకాలు గతంలో ఉండేటివా?..అని ప్రశ్నించారు. ఏ పేదవాడు అప్పులు పాలవ్వకూడదని.. ఏ పేదవాడు వైద్యం అందక ఇబ్బంది పడకూడదు.. వైద్యం కోసం అప్పుల పాలయ్యే పరిస్థితి రాకూడదు అని ఆరోగ్యశ్రీని విస్తరించాం. ఏ పేదవాడికి అయినా వైద్యం కోసం 25 లక్షల దాకా ఉచితంగా వైద్యం. రెస్ట్ పీరియడ్‌లో పేదవాడికి ఆరోగ్య ఆసరా. పేదవాడికి అండగా గ్రామంలోనే విలేజ్ క్లినిక్. గ్రామంలోనే ఫ్యామిలీ డాక్టర్. ప్రతీ ఇంటిని జల్లెడ పడుతూ.. ఇంటికే ఆరోగ్య సురక్ష. ఇంతగా ఆరోగ్యం మీద దృష్టి పెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉందా అని అన్నారు. వీటన్నింటితో పాటు ఏ గ్రామానికి వెళ్లినా కూడా.. 600 రకాల సేవలు అందించే సచివాలయం. ఏ గ్రామానికి వెళ్లినా.. 60-70 ఇళ్లకు ఒక వలంటీర్తో కూడిన వ్యవస్థ. నాలుగు అడుగులు ముందుకు వేస్తే రైతన్నను చేయి పట్టుకు నడిపిస్తూ ఓ ఆర్బీకే. మరో నాలుగు అడుగులు ముందుకు వేస్తే ప్రతి పేదవాడికీ వైద్యంపరంగా అండగా ఉంటూ విలేజ్ క్లినిక్. ఇంకో నాలుగు అడుగులు ముందుకు వేస్తే నాడునేడు ద్వారా బాగుపడ్డ ఇంగ్లీష్ మీడియం బడి. గ్రామానికే ÷బైర్ గ్రిడ్, గ్రామంలోనే డిజిటల్ లైబ్రరీ. ఇవన్నీ కాక గ్రామంలోనే నా అక్కచె÷-లలెమ్మల రక్షణ కోసం మహిళా పోలీస్. అక్కచె÷-లలెమ్మల ఫోన్‌లో దిశ యాప్. ఈ పథకాలు, ఈ మార్పులు, ఈ లంచాలు.. వివక్ష లేని పాలన గతంలో జరిగిందా?.. అక్కచె÷-లలెమ్మలకు, అవ్వాతాతలకు అండగా నిలిచిన పాలన ఇది. ఆలోచన చేయండని అన్నారు. మరో పక్క చంద్రబాబునే గమనించండి. పద్నాలుగేళ్లు సీఎంగా చేసిన వ్యక్తి.. ఆయన పేరు చెబితే ఒక్కటంటే ఒక్కటైనా పథకం లేదు. ఆయన పాలన ఎలా ఉండేదో గమనించండి. చంద్రబాబు అధికారంలోకి వచ్చేదాకా అబద్దాలు మోసాలు. అధికారం తప్పితే.. ఆయన మాయలు, ఆయన మోసాలు ఎలా ఉంటాయో. ఈ పాంప్లెట్ గుర్తుకు తెచ్చుకోండని అన్నారు.

# ప్రజలకు భరోసా శిల్పానే

---- నాగిని రవి సింగారెడ్డి



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 10-ఎన్నికలంటే కేవలం ఓట్ల కోసం అధికారం కోసం మాత్రమే కాదని ఎన్నికలంటే ప్రతి 5 సంవత్సరాలకు రాష్ట్ర ప్రజల భవిష్యత్తును నిర్ణయించే ఒక గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక ఘట్టం అని, నంద్యాల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి పేర్కొన్నారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు ఫరూక్ నగర్ నందు కౌన్సిలర్ కలాం బాష ఆధ్వర్యంలో నాగిని రవి సింగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా వార్డు వైసిపి నాయకులు నాగిని రవి సింగారెడ్డికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు జరీనా,ఇలియాజ్, అక్తర్, ఇమామ్, మస్తాన్ బాబా,సనావుల్లా, జుబేర్, మాలి, ఖాన్ సాబ్, రఫీ, జగన్,నూరా, తాలూ హుస్సేన్, ముత్తు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## మార్కెట్ అభివృద్ధికి కృషిచేస్తాం-. శిల్పా రవి




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 10-నంద్యాల గాంధీ చౌక్ మార్కెట్ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని, ముస్లిం మైనార్టీల సంక్షేమ, అభివృద్ధి వైఎస్సార్సీపీ ద్యేయంగా పనిచేస్తామని, మైనార్టీలకు కేటాయించిన 4 శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించిన కూటమి పార్టీలకు ఈనెల 13వ తేది జరుగనున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని నంద్యాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం గాంధీ చౌక్ కూరగాయల మరియు ఫ్రూట్ మార్కెట్ నందు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వీరితో పాటుగా ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ ఉర్దూ అకాడమి చైర్మన్ డా. నౌమాన్, మార్కెట్ కలాం, గన్నీ కరీం, తదితర వైసీపీ నాయకులు హాజరయ్యారు.

# కేసి కెనాల్ కు నీరు లేకుండా చేసినది జగన్ మోహన్ రెడ్డే

మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 10-వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన పిచ్చితుగ్లక్ ను తలపిస్తోందని, కేసి కెనాల్ క్రింద రైతులు పంట సాగుచేసుకుంటే సాగునీరు ఇవ్వలేమని నంద్యాల జిల్లా కలెక్టర్ ద్వారా నోటీసులు ఇచ్చిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందని , రాయలసీమకు సాగు, తాగు నీరు అందించలేని ద్రోహి జగన్ అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి విమర్శించారు.శుక్రవారం గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలో నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డా . బైరెడ్డి శబరిని, నంద్యాల టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్ ఎమ్ డి ఫరూక్ ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో రాయలసీమ వెనుకబడిందని, శాశ్వత కరువు నివారణకు, వలసలు ఆపేందుకు, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు జగన్ ఒక్క రూపాయ నిధులు కేటాయించలేదని, 365 జీవో తెచ్చి నిర్మాణంలో ఉన్న రాయలసీమ ప్రాజెక్టుల గొంతు కోశాడని బైరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం రాయలసీమకు అన్యాయం జరిగిందని, విడిపోతూ బళ్లారి జిల్లా, తుంగభద్ర డ్యామ్ పోగొట్టుకున్న రాయలసీమ తెలంగాణతో విడిపోతూ మరో 100 ఏళ్ల అభివృద్ధి వెనక్కు పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలం టీడీపీ నాయకులు బాలీశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత పోలింగ్ కు పటిష్ట చర్యలు

--జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 10 - సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అత్యంత పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో సాధారణ ఎన్నికలు - 2024 సంబంధించి పోలింగ్ కు ముందు చివరి 72 గంటల ప్రోటోకాల్, తదితర అంశాలపై జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలసి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు మీడియా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ పోలింగ్ కు ముందు చివరి 72 గంటలు అత్యంత కీలకమైందని... ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న మూడురోజులు అత్యంత కీలకమైనవని, రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమవుతున్న నేపథ్యంలో అదనపు బ్యాలెట్ యూనిట్లు తెప్పించి కమిషన్ నిర్వహించి అన్ని నియోజకవర్గాల్లోని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచామన్నారు. ఈనెల 12వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 13వ తేదీన ఎన్నికల పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంకాలం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయకుండా, అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. 1350 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 335 లొకేషన్ల లోని 403 పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈవీఎంలను తరలించే వాహనాలను జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ రోజున ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా షామియాలు వేయడం తోపాటు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి లొకేషన్ లో వికలాంగుల సౌకర్యార్థం వీల్ ఛైర్స్ ఏర్పాటు చేసామన్నారు. ఎక్సైజ్ కి సంబంధించి డ్రై డే ఇప్పటికే ప్రకటించామని, పోలింగ్ కు 48 గంటలు డ్రై డే ఉంటుందన్నారు.జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి హింసాత్మక సంఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఇందుకు మీడియా కూడా సహకరించాలన్నారు. సరిహద్దుల్లోని 8 అంతర్గత చెక్పోస్టుల ద్వారా అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల కోసం 4 కంపెనీల పోలీసు బలగాలు కూడా రావడం జరిగిందన్నారు. కేంద్ర బలగాలు కూడ రానున్నాయని స్ట్రాంగ్ రూము, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. ఓటర్లను ఒక పార్టీకి చెందిన సపోర్టర్లు వారి ప్రాంతం వాహనాలు తీసుకురావడానికి వీలులేదని, అలాచేస్తే సంబంధిత వాహనాలు సీజ్ చేస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో క్యూ,ఆర్ టీమ్ లు ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ వివరించారు.

# బుగ్గన ఇలాకాలో కదం తొక్కిన పసుపు దళం

- భారీగా తరలి వచ్చిన టిడిపి అభిమానులు

- పసుపు మయమైన బేతంచర్ల





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-మే 10: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి స్వగ్రామమైన బేతంచర్లలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు కదం తొక్కాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి బేతంచెర్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావడంతో పట్టణం పసుపుమయమైంది. ఈ ర్యాలీకి భారీ ఎత్తున విజయవంతం కావడంతో టిడిపి శ్రేణుల్లో హుషారు రెట్టింపు అయ్యింది. స్థానిక టిడిపి నాయకులు సైతం ఊహించని విధంగా ర్యాలీ విజయవంతం కావడంతో వైసిపి శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డినీ అభ్యర్థిగా ప్రకటించిన క్షణం నుంచి బుగ్గన వర్గంలో గెలుపు ధీమా నడలినట్లు చర్చించుకుంటున్నారు. రోజులు గడిచే కొద్దీ కోట్ల బలం పెరగటంతో పాటు బుగ్గన పక్కన ఇంత కాలం ఉన్న వారు కూడా టిడిపి వైపు రావడంతో మరింత వైసీపీలో ఆందోళన తీవ్రమైంది. ఈ సభలో కోట్ల సుజాతమ్మ, కోట్ల చిత్రమ్మ, మాజీ జడ్పీటిసి, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, బేతంచెర్ల మండల పార్టీ కన్వీనర్ ఏళ్ల నాగయ్య, పార్టీ ప్రతినిధి రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా అభ్యర్థులను గెలిపించండి

ప్రచారం నిర్వహిస్తున్న భూమా కిషోర్ రెడ్డి

ఆళ్లగడ్డ ప్రతినిధి మే 10 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ తాలూకా నాయకులు భూమా కిషోర్ రెడ్డి శుక్రవారం ఉయ్యాలవాడ మండలంలోని హరివరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైకాపా ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, సచివాలయ వ్యవస్థను గ్రామాలలో ఏర్పాటు చేయడం ద్వారా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగవలసిన పని లేకుండా ప్రజలకు అన్ని సౌకర్యాలు ఆయా గ్రామాల్లోని అందుతున్నాయని మరింత పెద్ద ఎత్తున మనకు మంచి జరగాలంటే వైకాపా ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆళ్లగడ్డ వైకాపా అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పూజ బ్రహ్మానందరెడ్డి లను భారీ మెజారిటీలతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఉయ్యాలవాడ మండలం వైకాపా నాయకులు మహేశ్వర రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వర రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, శివారెడ్డి, చిన్న శ్రీను, సుందరయ్య లు పాల్గొన్నారు.



# బుగ్గనకు కోలుకోలేని ఎదురు దెబ్బ...

కోట్ల సమక్షంలో టిడిపి గూటికి చేరిన చిన్న మద్ది

ఆందోళనలో వైసీపీ శ్రేణులు





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-మే 10 ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి పోలింగ్ కు కొద్ది సమయం మాత్రమే ఉండగా కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. మంత్రి బుగ్గన రాజారెడ్డికి ప్రధాన అనుచరుడిగా ముద్ర ఉన్న వాల్మీకి సంఘ నాయకులు ఉంగరాల గుండ్ల చిన్న మద్ది టీడీపీలో చేరారు. ఆయన శుక్రవారం తమ అనుచరగణంతో భారీగా తరలివచ్చి టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత దశాబ్ద కాలంగా బుగ్గన వెంటనే ఉంటూ ఆయన విజయంలో ఉంగరాని గుండ్ల చిన్న మద్ది కీలకపాత్రను పోషించారు. ఇన్ని రోజులు మంత్రి నమ్మిన వ్యక్తులుగా ఉన్న చిన్నమద్దితోపాటు సీసం గుంతల రాంరెడ్డి ఆ పార్టీకి గుడ్ బై చెప్పడంతో వైసీపీ శ్రేణులు ఆందోళనకు గురయ్యాయి. ఉంగరానిగుండ్ల, సీసంగుంతల, దేవరకొండ, గుమ్మకొండ గ్రామాలకు చెందిన 500న్కుటుంబలకు చెందిన వాల్మీకి సోదరులు చిన్న మద్ది ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చి తెలుగుదేశం గూటికి చేరారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబం పై ఎంతో నమ్మకం ఉంచి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని కోట్ల భరోసా ఇచ్చారు. ఆర్థిక మంత్రి బుగ్గన వ్యవహార శైలి నచ్చకనే ఎంతోమంది టిడిపిలో చేరుతున్నారని వారందరికీ న్యాయం చేస్తామని కోట్ల స్పష్టం చేశారు. డోన్ లో బుగ్గన ఓటమి ఖాయమైందని డోన్ కోటపై టిడిపి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వాల్మీకి సంఘ నాయకులు చిన్న మద్ది మాట్లాడుతూ గత రెండు ఎన్నికల్లో బుగ్గన విజయానికి కృషి చేశామని తెలిపారు. అయితే ఇలాంటి కృతజ్ఞతా భావం లేకుండా తనపై కేసులు పెట్టి చిత్రహింసల గురి చేశారని, ఎన్నో అవమానాల పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ పాలకుల కంటే బుగ్గన గోరంగా హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము పుట్టినప్పటినుంచి కోట్ల కుటుంబం వెంటే ఉన్నామని, తమకు జీవితాన్ని ప్రసాదించింది కోట్ల కుటుంబమేనని తెలిపారు. స్వయంగా కోట్లనే డోన్ నుంచి పోటీ చేస్తుంటే ఆ పార్టీలో ఎలా ఉంటామని, కోట్ల విజయమే తమలక్ష్యమని చిన్నమద్ది స్పష్టం చేశారు. ముందుగా ఆయా గ్రామాలకు చెందిన వాల్మీకి సంఘ నాయకులు, వైయస్సార్సీపి కార్యకర్తలు చిన్న మద్ది ఆధ్వర్యంలో సుమారు 50 వాహనాల్లో భారీగా తరలివచ్చి పార్టీలో చేరడం వైసీపీ శ్రేణులకు కలవర మైందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, బలిజ సంఘం నేత కటారి కొండ వెంకటేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ దార హరినాథ్ రెడ్డి, న్యాయవాది మల్లికార్జున రెడ్డి, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190